# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :333 (కాంప్లిమెంటరీ కాపీ) సోమవారం 19 ఆగస్ట్ 2024 పేజీలు : 12

Digital Edition


# మోహన్ లాల్ కు తీవ్ర అస్వస్థత

ప్రజా గొంతుక డెస్క్

ప్రముఖ మలయాళీ నటుడు మోహన్ లాల్ అస్వస్థతకు గురి అయ్యారు. తీవ్ర జ్వరం, కండరాల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు రావడంతో ఆయన ఆస్పత్రిలో చేరారు. కొచ్చిలోని అమృత ఆస్పత్రి వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. 64 ఏళ్ల ఈ నటుడు ఐదు రోజుల వరకు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ మేరకు మోహన్ లాల్ హెల్త్ బులిటెన్‌ను ఆస్పత్రి వర్గాలు విడుదల చేశాయి.రద్దీ ప్రదేశాలతో పాటు షూటింగ్స్ కు కొన్నిరోజుల పాటు దూరంగా ఉండాలని అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం మోహన్ లాల్ ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. ఇక మోహన్ లాల్ ఆస్పత్రిలో చేరారు అన్న విషయం తెలుసుకున్న అభిమానులు ఆందోళనకు గురి అయ్యారు. తమ అభిమాన నటుడు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు..



# సీ ప్లేన్

## గాల్లో ఎగిరేను నీటిపై తేలేను

ప్రజా గొంతుక డెస్క్




ఏపీవాసులకు బంపరాఫర్.. త్వరలోనే మీరు సరికొత్త అనుభూతిని పొందొచ్చు. నీటిపై తేలుతూ, గాల్లో విహరిస్తూ.. నేలపై తిరుగుతూ ఇలా ఎంజాయ్ చేసే అవకాశం ఉంది.

ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో సీ ప్లేన్స్ తీసుకువచ్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వయంగా వెల్లడించారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు శనివారం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో చర్చించారు. ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై ఆయనతో చర్చించారు. చంద్రబాబుతో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి పలు కీలక వివరాలు వెల్లడించారు.వచ్చే వారంలో రోజుల్లో సీ ప్లేన్ విధానాన్ని విడుదల చేస్తామన్న రామ్మోహన్ నాయుడు.. ప్రకాశం జిల్లాలో, శ్రీశైలంలో ఎయిర్‌డ్రోమ్స్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగీకరించిందన్న రామ్మోహన్ నాయుడు.. సీ ప్లేన్ విధానాన్ని ఏపీ అద్భుతంగా ఉపయోగించుకోవచ్చన్నారు. ఇక సీ ప్లేన్ విషయానికి వస్తే ఇవి గాల్లో ఎగరగలవు, నీటిపై తేలగలవు. అలాగే ఎక్కడైనా ల్యాండ్ అయ్యే కెపాసిటీ ఈ సీ ప్లేన్లకు ఉంటుంది. ఇక అమెరికా, మాల్దీవులు వంటి దేశాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి ఇవి ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఏపీలో తీర ప్రాంతం అధికంగా ఉన్న నేపథ్యంలో పర్యాటకంగా ఈ సీ ప్లేన్లను ఉపయోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్

## వేయనున్న అభిషేక్ మను సింఘ్వీ

ప్రజా గొంతుక డెస్క్

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని మర్యాద పూర్వకంగా కలిసిన రాజ్యసభ అభ్యర్థి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ప్రజా భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజాభవన్ కి విచ్చేసిన అభిషేక్ మను సింఘ్వీ గారికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సోమవారం అసెంబ్లీలో రాజ్యసభ అభ్యర్థిత్వానికి దాఖలు చేయనున్న నామినేషన్ కార్యక్రమానికి రావలసిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని ఆహ్వానించిన అభిషేక్ మను సింఘ్వీ



# రాష్ట్రానికి కేటాయించిన నిధులు త్వరగా ఇవ్వండి

ప్రజా గొంతుక డెస్క్



కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన నిధులను సత్వరం అందించాలని ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారుఢిల్లీ పర్యటనలో రెండో రోజూ కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నడ్డాలతో సమావేశమైన చంద్రబాబు పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు సాయం అందించాలని కోరారు.విశాఖ ఉక్కు భవిష్యత్తుపై కుమారస్వామితో సమాలోచన జరిపారు.కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళ్లిన సీఎం చంద్రబాబు ప్రధాని మోదీతో ఆయన అధికార నివాసం 7-లోక్‌కల్యాణ్‌మార్గ్‌లో సుమారు గంటపాటు సమావేశమయ్యారు. బడ్జెట్లో ఏపీకి కేటాయించిన నిధుల సత్వర విడుదలే ప్రధాన ఎజెండాగా చర్చించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యమిస్తూ కేటాయింపులు చేసినందుకు ప్రత్యేకంగా మోదీకి ధన్యవాదాలు తెలిపారు.పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు సహకారం అందించాలని మోదీని చంద్రబాబు కోరారు. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధులను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి విడుదల చేయాలని కోరారు. దీనివల్ల జాప్యం లేకుండా నిర్మాణ పనులు మొదలుపెట్టి అనుకున్న గడువులోపు ప్రాజెక్టు పూర్తి చేయడానికి వీలవుతుందని విజ్ఞప్తి చేశారు. అమరావతికి బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థిక సాయాన్ని సాధ్యమైనంత త్వరగా అందిస్తే రాజధాని నిర్మాణ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లడానికి వీలవుతుందన్నారు.ప్రత్యేక సాయాన్ని విడుదల చేయండి:ఏపీలో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన వివిధ ప్రాజెక్టులను చేపట్టడానికి ప్రత్యేక మూలధన పెట్టుబడి సాయం చేస్తామని విభజన చట్టంలో చెప్పిన విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు బడ్జెట్‌లో ప్రకటించిన ప్రత్యేక సాయాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు వీలుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు విడుదల చేయాలని విన్నవించారు.రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి: మోదీతో భేటీ అనంతరం నేరుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయానికి వెళ్లిన చంద్రబాబు ఆమెతో సుమారు గంట పాటు భేటీ అయ్యారు. అక్కడికే కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి కూడా వచ్చారు. విశాఖ ఉక్కు భవిష్యత్తుపై కుమార స్వామితో సీఎం చర్చించారు. విశాఖ ఉక్కు ఏపీ ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశమని దానిలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ ఆపేసి, సెయిల్‌లో విలీనం చేసి లాభదాయకంగా నడిపేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసి రాష్ట్ర సత్వర అభివృద్ధికి సహకరించాలని చంద్రబాబు కోరారు.కలిసికట్టుగా పని చేద్దాం: హోం మంత్రి అమిత్ షా ఇంటికి వెళ్లిన చంద్రబాబు గంటపాటు ఆయనతో సమావేశమయ్యారు. ఈ భేటీలో విభజన చట్టం ప్రకారం చేయాల్సిన పనుల గురించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్డీయే అధికారం చేపట్టిన తర్వాత మొదలు పెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. కేంద్రం నుంచి తగిన చేయూతనందించాలని కోరగా అమిత్‌షా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ప్రజలు ఏం ఆశించి కూటమికి ఓటేశారో ఆ ఆకాంక్షలను నెరవేర్చడానికి కలిసికట్టుగా పని చేద్దామని ఇద్దరు నాయకులు నిర్ణయించారు.సానుకూలంగా స్పందించిన మోదీ:రెండు రోజుల సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన విజయవంతంగా సాగిందని నేతలు తెలిపారు. ప్రధాని, కేంద్ర మంత్రులు చంద్రబాబు ప్రతిపాదించిన అన్ని అంశాలపై, సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

# లేటరల్ ఎంట్రీ' పద్ధతి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

ప్రజా గొంతుక డెస్క్



ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో 'లేటరల్ ఎంట్రీ' పద్ధతిలో భర్తీలను కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. యూపీఎస్సీకి బదులుగా ప్రత్యామ్నాయ మార్గంలో నియామకాలు చేపడుతూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని కేంద్రంపై విమర్శలు గుప్పించారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శులు/ డైరెక్టర్ల నియామకానికి యూపీఎస్సీ దరఖాస్తులను ఆహ్వానించిన వేళ రాహుల్ ఈమేరకు ట్వీట్ చేశారు."కేంద్ర శాఖల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా నియామకాలు చేపడుతూ.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారు. ఉన్నత స్థానాల్లో అణగారిన వర్గాల ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడం లేదు. దీన్ని మెరుగుపరిచే బదులు.. లేటరల్ ఎంట్రీ ద్వారా వారిని ఆ పదవులకు దూరం చేస్తున్నారు. యూపీఎస్సీకి సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన యువత హక్కులను కాజేస్తున్నారు. సామాజిక న్యాయాన్ని కాలరాస్తున్నారు. కీలకమైన ప్రభుత్వ పదవుల్లో చేరడం ద్వారా కొన్ని కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు ఏం చేస్తారనే దానికి ప్రధాన ఉదాహరణ 'సెబీ'నే. ఈ విధమైన భర్తీ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని రాహుల్ పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజా గొంతుక డెస్క్

హైదరాబాద్ మహానగరంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారు. ఈ మేరకు అయన శనివారం రాత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు.శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి రోడ్ కనెక్టివిటీ రూట్ మ్యాప్పై అధికారులు సీఎంకు వివరించారు. రూట్ మ్యాప్పై పలు సూచనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు.ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. బుద్వేల్లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన సముదాయం నుంచి శంషాబాద్ ఎయిర్పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం కోరారు.ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. బుద్వేల్లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన సముదాయం నుంచి శంషాబాద్ ఎయిర్పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం కోరారు.రోడ్, మెట్రో మార్గాలకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. వీలైనంత త్వరగా పూర్తి స్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పిన సీఎం రేవంత్ యుద్ధప్రాతిపదికన పనులు మొదలుపెట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



# గార్ల లో జరిగే పివైఎల్ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఈనెల 22 23 తేదీలలో మహబూబాద్ జిల్లా గార్లల జరిగే ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ పిలుపు నిచ్చారు.దేశంలో యువత మొత్తం సామ్రాజ్యవాదం మత్తులో పడిపోయి మద్యంకు బానిసలై మత్తు పదార్థాలకు లోనై తమ జీవితాలను చిత్రం చేసుకుంటున్నారని ఉపాధి ఉద్యోగాల కోసం నిలదీయ వలసిన యువత నేడు భక్తుల ఊబిలో కొట్టుకుపోతుందని ఆయన అన్నారు. కుటుంబాలకు రేషన్ కార్డులకు పథకాలకు ఆంక్షలు పెట్టే ప్రభుత్వాలు యువతకు ఎందుకు ఆంక్షలు పెట్టడం లేదు ప్రతి చదువుకున్న యువకులకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు డిగ్రీలు పీజీలు పిహెచ్డీలు చేసి ఉద్యోగాలు లేక పిచ్చోలై యువకులంతా రోడ్లమీద తిరుగుతున్నారు. విద్యుత్ నరాలు కలిగినటువంటి యువత ఈ దేశానికి కావాలి ఈ దేశం మార్పు చేయాలి రాజకీయాల్లోకి యువత రావాలి. విద్యార్థి యువకులకు రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు వారి హక్కులను తెలియజేయడం కోసం ఈ రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని దీనిలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.రాజకీయ శిక్షణ తరగతులకు ప్రారంబోపాన్యాసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు చేయగా ఏ ఐ కే ఎం ఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య,ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఇందూరు సాగర్ కోల లక్ష్మీనారాయణ పాల్గొంటారని అన్నారు.

## నిరంతర ప్రక్రియగా సాగుతున్న అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 142 వ వారం కార్యక్రమంలో భాగంగా. కీర్తిశేషులు బొజ్జ రామ లక్ష్మణ్ మాష్టారు గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో, చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు.గత 10 వారాలుగా ఈ అన్నదాన కార్యక్రమంలలో కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవి అరటిపండ్లు ఉచితంగా పంపిణీ చేస్తూండడం ఎంతో సంతోషదాయకం.ఈ కార్యక్రమంలో అన్నదాతలు బొజ్జ రాధిక మరియు వారి కుటుంబ సభ్యులు,చింతూరి రజనీకాంత్,మర్ల ప్రసాద్ మాష్టారు,ముమ్మనేని అరవింద్, దొడ్డి సూరిబాబు,రమణారావు,దొడ్డ ప్రభుదాస్,కొంగూరు రమణారావు, పరిశుద్ధం,భద్రం తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను ఎన్కౌంటర్ చేయాలి,




(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి) //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

కోల్కత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారాన్ని ఖండిస్తూ, ఆమె ఆత్మ శాంతి చేకూరాలని, దోషులను వెంటనే శిక్షించాలని,నందికొండ మునిసిపాలిటీ హిల్ కాలనీ బస్టాండ్ ఆవరణలో,నిరసన వ్యక్తం చేస్తూ కొవ్వొత్తులతో ప్రదర్శన చేయటం జరిగినది, మహిళలకు రక్షణ కల్పించాలని ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో ఆదాసు విక్రమ్,రమణ,జాంగిరు, హైబ్,దుబ్బ మురళి, తేజ,నాగార్జున,దండు రవి, సైదాచారి, కారంపూడి శివ, యువకులు తదితరులు పాల్గొన్నారు

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి.

సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్
కుత్బుల్లాపూర్ ఆగస్టు18 ప్రజా గొంతుక



పశ్చిమబెంగాల్ కలకత్తా లో జూనియర్ వైద్యురాలు మౌమిత అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు పాల్గొని మాట్లాడుతూ మహిళల పై అత్యాచారాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటనలు జరిగినప్పుడు కఠినంగా వ్యవహరిస్తామని, కఠిన చట్టాలు తీసుకువస్తామని గంబిరమైన ప్రకటనలు చెయ్యడమే కానీ అమలులో చిత్తశుద్ధి లేదని విమర్శించారు.యూపీ, ఢిల్లీ లో మహిళల అత్యాచారం చేసిన నిందితులకు బీజేపీ నాయకులు దండలు వేసి స్వాగతం పలకడం చూసిన ప్రజలు అత్యాచారం చేస్తే శిక్షలు పడవని, దానికి కొంతమంది రాజకీయ నాయకుల అండ ఉంటే సరిపోతుందని అభిప్రాయానికి రావడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు.కలకత్తా లో కూడా అత్యాచారం చేసిన నిందితుల వెనుకాల పలుకుబడి లేక అధికారుల అండదండలు ఉండి ఉండవచ్చని అందుకే అత్యాచారం జరిగిన వారం రోజుల వరకు కేవలం ఒక్కరినే అరెస్టు చేశారని నిందితుడిని విచారణ పేరుతో కాలక్షేపం చెయ్యకుండా వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు కారణం అశీలీల చిత్రాలు, మందు, సమాజంలోమహిళ లపై చులకన భావం,శిక్ష నుంచి తప్పించుకోవచ్చనే భావన లాంటివి కారణం కాబట్టి ముందుగా వాటి పై ఆలోచించి కఠిన చర్యలతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) కార్యదర్శి హైమావతి, సత్యవతి లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం భేటి పడావో-భేటి బచావో అనే నినాదం ఇచ్చింది కానీ స్వయంగా కొంతమంది బీజేపీ నాయకులే అత్యాచారాలు చేసిన నిందితులను సన్మానం చెయ్యడం అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి ఎంపీ పదవులు ఇవ్వడం చేస్తూ బేటికో బీజేపీ సే బచావో అనే విదంగా మారిందని బీజేపీ కేవలం మత రాజకీయాలు చేయడానికే కానీ ప్రజల సమస్యలు బాగోగులు పట్టవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, సీపీఐ నాయకులు కృష్ణ, సహదేవ్ రెడ్డి, చంద్రయ్య, ప్రభాకర్, ఏఐటీయూసీ నాయకులు రవి,సామెల్, రాము,యాదగిరి,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు విష జ్వరాల పట్ల జాగ్రత్త వహించాలి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఆగస్టు 18:-





వనపర్తి జిల్లా వీపనగండ్ల పి హెచ్ సి పరిధిలోని చిన్నంభావి మండలం అమ్మాయిపల్లి గ్రామంలో స్థానిక డాక్టర్ రాజశేఖర్ ఎమ్ ఓ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఏ ఎల్ ఓ టీమ్,మరియు స్థానిక సిబ్బందిచే గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి జ్వరాల సర్వే మరియు ఆంటీ లార్వాల్ సర్వే చేస్తూ,డెంగ్యూ పాజిటివ్ కేసుల ఇంటిని సందర్శించి కాంటాక్ట్ స్లైడ్స్ సేకరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ వర్షా కాలంలో దోమలు అధికసంఖ్యలో వృద్ధి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా మెదడువాపు,మొదలగు వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరిస్తూ,ఎక్కువ రోజులు నీరు నిలువ ఉండకుండా డ్రమ్ములు,కుండలు సంపులను శుభ్రంగా కడుకొన్ని వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు మంచినీటిని వేడి చేసి చల్లార్చుకొని తాగాలని సూచించారు.అదేవిదంగా ప్రతి రోజు సాయంత్రం దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు,కిటికీలు మూసుకొని ఉంచుకోవడంతో పాటు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని దోమల నివారణ కాయల్స్ వాడాలని చూచించారు.జ్వరం వచ్చిన వారు నిర్లక్ష్యంగా ఉండకుండా తక్షణమే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సెంటర్లో చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ( ఎన్జీవో) సంస్థ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ చారకొండ బాబు,మరియు శ్రీమతి దయామని సి హెచ్ ఓ గారు,శ్రీ కేశవులు హెచ్ ఈ ఓ గారు,జిల్లా ఏ ఎల్ ఓ టీమ్ సభ్యులు గంధం రాజు గారు,స్థానిక హెల్త్ అసిస్టెంట్లు రాములు,జహంగీర్,ఎల్ టి వెంకటేష్,రవికుమార్ అండ్ బ్రీడింగ్ చెక్కర్ రవి,ఏఎన్ఎం లు సుజాత,రామేశ్వరి,భారతి,రాధిక,జయమ్మ ఏఎన్ఎం లు మరియు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవో రమాదేవి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి పై ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. పురుషోత్తపట్నం లో ఉన్న రామాలయ భూములను ఆక్రమిస్తున్నారని, ఆదివాసీ మహిళలపై వారి ఇంటి నిర్మాణాలపై దాడి చేయించిన ఘటనను వారు ఖండిస్తూ, ఆదివారం వారు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు సోందే మల్లు దొర మాట్లాడుతూ గిరిజనులు రామాలయ భూములను ఆక్రమించి ఉంటే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలే గాని ఈ విధంగా ఆటో నడుపుకునే ప్రైవేట్ వ్యక్తులతో దాడి చేయించడం దారుణమని అన్నారు. ఆలయ ఈవో రమాదేవికి గిరిజనులు ఆక్రమించిన భూములే కనబడుతున్నాయా, గిరిజనేతరులు ఆక్రమించిన ఆలయ భూములు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. 2009లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భూ ఉద్యమం చేపట్టిన ఫలితంగా 24 ఏళ్ల నుండి ఆదివాసీలు అక్కడ గుడిసెలు వేసుకుని ఉంటున్నారని అటువంటి వారి నివాసాలను తొలగించడం కరెక్ట్ కాదని అన్నారు. ఆటో వాళ్ళు ఏదో మిమ్మల్ని ఉసిగొలిపితే ఆదివాసులు పై దాడి చేయడం సరికాదన్నారు. అసలు కొందరి గిరిజనేతర్ల ఆటో వాళ్లకి అంత ఆత్రుత ఎందుకు. ఆదివాసీల గుడిసెలను ఇంటి నిర్మాణాలను తొలగించడానికి అంటే ఆదివాసుల హక్కులను చూసి ఓర్వలేక లేకపోతే మీకు దక్కలేదని కుట్రనా.మాట్లాడితే రామభక్తులం మేము రామా నామము స్మరిస్తూ రాముని ఆస్తి కాపాడే దిశగా చేస్తున్నాము అంటున్నారు... మొదటిగా పూర్వం గా అయితే వాస్తవానికి శ్రీరాముని ఆస్తి కాపాడిన వారు ఆదివాసులే శ్రీరామదేవునికి కాపలదారులు ఆదివాసులేనని గమనించాల్సిన అవసరం ఉంది అన్నారు. మరి శ్రీరాముని ఆస్తి ఎవరికి వర్తిస్తుంది ఈవో సమాధానం చెప్పాలి అన్నారు. రామ భక్తులకు భద్రాచలంలో ఆదివాసులు నివసించే ప్రాంతం మాత్రమే రామాలయ భూమిగా కనబడుతుందా? మిగతా గిరిజనేతర్లు అక్రమంగా స్వాధీన చేసుకున్న రాములోరి భూమి మాత్రం కనపడదా.. టేకులపల్లి మండలంలో రామాలయ దేవస్థానం భూమి కొన్ని వేల ఎకరాలు కబ్జా గురైంది దానిమీద ఏం చేశారు. దేవుని భూములను గిరిజనేతర్ల కూతుర్లకు కట్నాల కింద వ్రాసిస్తున్నారు క్రిస్టియన్ సంస్థలకు అమ్ముకుంటున్నారు అవేమీ ఈవో కి కనిపించడం లేదా ప్రైవేటు వ్యక్తులతో కిరాయికి తీసుకువచ్చి దాడి చేయించడం ఒక ఉద్యోగి చేయించవలసిన అర్హతలు ఉన్న ఆదివాసులపై దాడులు చేయిస్తూ అర్హత లేని గిరిజనేతరులకు అర్హతలు ఇవ్వడం ఏజెన్సీ చట్టాలను అతిక్రమించడమే.ఏదో ఇంటి జాగ కోసం గుడిసె వేసుకొని రోజు కూలి పని చేసుకునే వారిపైన మీ ప్రతాపాలు .కనుక ఆదివాసులపై అటువంటి దాడికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలి రామాలయ దేవస్థానం ఈవో పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి మహిళలపై దాడి కేసు మరియు చట్ట ధిక్కార కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తూ పాల్గొన్న నాయకులు ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి, డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర ,ఉపాధ్యక్షుడు రేసు తిరుపతిరావు, కార్యదర్శి శ్యామల గోవిందరాజు, కోరస రామ చంద్రయ్య, రంగమ్మ రజిని, పునేశ్వరరావు, ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆదరణను తట్టుకోలేక కేటీఆర్,హరీష్ రావు తప్పుడు ప్రచారం చేస్తు ప్రజలను రెచ్చగొడుతున్నారు.

టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు 10 సంవత్సరాలుగా మంత్రులుగా పనిచేసి రైతులకు ఒక్క మేలు చేయని అసమర్ధ మంత్రులుగా ఉండి నేడు రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నారని టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ విమర్శించారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో, 20,480 కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం 13300 కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని నాడు రుణమాఫీనీ ఆలస్యం చేయడంతో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అయన అన్నారు.నాటి ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి జైల్లో చిత్రహింసలు చేసిన చరిత్రను రైతులు మర్చిపోలేదని నాటి కర్మనే నేడు ప్రతిపక్ష%శీ%లో కూర్చోపెట్టిన గాని హరీష్ రావు,కేటీఆర్ లకు అధికారం మదం అహంకారం తగ్గలేదన్నారు. అధికారంలోకి వచ్చాక అప్పుల బాధ్యత తీసుకుంటామని రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల వరకు రుణమాఫీని 3 విడతలుగా చేయడంతో ఆనంద పడుతున్న రైతులను చూసి ఓర్వలేక చిల్లర మాటలు మాట్లాడుతూ రైతులను రెచ్చగొడుతు రైతులను ఏం చేయదలుచుకుంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.రైతు రుణమాఫీ చేయడం వీరికి ఇష్టం లేనట్లు ఉందని మండిపడ్డారు. ఇంకా రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదని ఇప్పటి వరకు 22.37 లక్షల మంది రైతుల ఖాతాలో రూ 17,933.19 కోట్లను జమ చేయడం ద్వార వారందరిని రుణ విముక్తులను చేశామని,ఆధార్ కార్డులో తప్పులు,రేషన్ కార్డు లేని వారు ఇతర కారణాలతో రెండు లక్షల లోపు రుణమాఫీ జరగని రైతులు దగ్గరలోని వ్యవసాయ అధికారిని సంప్రదించి తగిన రికార్డులు సమర్పిస్తే త్వరలో రుణమాఫీ వర్తిస్తుందని రెండు లక్షల కంటే అధికంగా ఉన్న వారు సదరు అధిక మొత్తాన్ని బ్యాంకులో జమ చేస్తే వారికి రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. అంతేకానీ రైతులను అయోమయానికి గురి చేసేలా ప్రతిపక్ష నాయకులు ప్రవర్తించడం దురదృష్టకరమని టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ మండిపడ్డారు.

## ద్వితీయ వర్ధంతి కార్యక్రమములో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి- యడవల్లి దిలీప్ రెడ్డి




(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జునసాగర్ నియోజ వర్గం ప్రతినిధి)// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి వాస్తవ్యులు అయినటువంటి వై డి ఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, యొక్క తండ్రి అయిన గడ్డం చిన్నరాములు,యొక్క ద్వితీయ వర్ధంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారు కుటుంబ సభ్యులు కుమారులు గడ్డం సజ్జన్,గడ్డం నాగ సైదులు,మరియు కుమార్తెలు, అల్లుళ్ళు, రేకులారపు సరిత-యాదగిరి, గోలి సంధ్య -హరి మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, తిరుమలగిరి వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి,మూడో వార్డ్ మెంబర్ యాదయ్య, వై డి ఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, కుటుంబ సభ్యులు, మత్స్యకార చైర్మన్ తిరుమలగిరి పిట్టల కృష్ణ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## దాసరి కోటి చేతులమీదుగా జ్ఞాపికను అందజేత...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

నేత్రదాత కీ.శే. లతి శెట్టి మల్లమ్మ సంస్మరణ సభను ,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారిఆధ్వర్యంలో నిర్వహించి ,వచ్చిన బంధు మిత్రులకు భీష్మాచారి నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు సమ్మయ్య నీరజ , వంశి అనూష ముఖ్యఅతిథిగా దాసరి కోటి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకుజ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతం మల్లేశం అల్లం సతీష్ లగిసెట్టి లక్ష్మన్ బోడ్డు,రత్నాకర్,శంకర్,తిరుపతి.బైరి వినోద్ నవీన్ తదితరులు పాల్గొన్నారు అలాగే సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి,ప్రచారం కార్యదర్శి వాసు, పృథ్విరాజ్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## బహుజనుల రాజ్యస్థాపన కోసం ప్రాణాలు అర్పించిన సర్వాయి పాపన్న

ప్రజాగొంతుక న్యూస్,/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు.సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలతో సత్కరించారు. సంఘం అధ్యక్షుడు మారగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యస్థాపన కోసం తన ప్రాణాలను అర్పించారని పాపన్న చరిత్రను మన చరిత్రకారులు విస్మరించారని బ్రిటిష్ చరిత్రకారులు లిఖించారని తెలిపారు కార్యదర్శి మారవుని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ మొగల్ చక్రవర్తుల ను ఎదురించి గోల్కొండ కోటపై బహుజనుల జెండా ఎగరవేసిన వీరుడు భూస్వాముల పెత్తందారుల కుట్రలకు బలి అయిన వీరుడుగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ కంఠమహేశ్వర గౌడ సంఘం సభ్యులు మారగోని దేవేందర్ గౌడ్ పెద్ద అంజయ్య గౌడ్ చిన్న అంజయ్య గౌడ్ శంకరయ్య గౌడ్ శ్రీను గౌడ్ వెంకటేశం గౌడ్ మల్లేశం గౌడ్ దయాకర్ గౌడ్ పాలెం వెంకటేశం కుంభగోని శ్రీను సత్యం అంజయ్య గౌడ్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

పాలడుగు ప్రభావతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//






మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలిఫాస్ట్ ట్రాక్ కోర్టు ల ద్వారా 30 రోజులలో నిందితులకు కఠినమైన శిక్షలు విధించాలి ఐద్వా ఆధ్వర్యంలో నల్గొండలో నిరసనప్రదర్శన.ప్రపంచం నివ్వరపోయేలా ప్రాణాలు పోసి కాపాడే యువ డాక్టర్ పైన అత్యంత దుర్మార్గంగా సామూహిక అత్యాచారం జరిపి హత్య చేయడాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి తీవ్రంగా ఖండించారు. ఆదివారం రోజున ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించి 30 రోజులలో నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముఖ్యమంత్రి ఇప్పటికీ అక్కడ జరుగుతున్న పరిణామాలను కంట్రోల్ చేయడంలో విఫలం చెందారని అన్నారు డాక్టర్లు ప్రశాంతంగా నిరసన తెలియజేస్తున్న వారిపై మూకుమ్మడి దాడి చేసి చంపడానికి ప్రయత్నించి టెంటు పగలగొట్టి ఫ్యామిలీ విరిచి భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీసులు ఏం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. డ్రగ్స్ మాఫియా ముఠాలను అరికట్టడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వాటిని అణిచివేసి నిర్మూలించే దాంట్లోవిఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ఫోర్సును ఉపయోగించి అలాంటిహత్యలు హత్యాచారాలను అరికట్టాలని తెలిపారు ఒక నిర్భయ ఒక అత్రాస్ ఒక మౌమిత ఇలాంటి ఘటనలు ఇంకా ఎన్ని చూడాలని అన్నారు 77 ఏళ్ల స్వాతంత్రం ఒకపక్క జరుగుతున్న మహిళలు అత్యంత దారుణంగా చంపారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్ట సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, లీగల్ సెల్ కన్వీనర్ మేకల వర్ణ, బొల్లేపల్లి మంజుల, జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమారాణి, పుష్ప, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బహుజన వీరుడు మొగులయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి సందర్భంగా ఆ మహా వీరున్ని స్మరించుకుంటూ 374వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరించి సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి స్వీట్లు పంచారు బహుజనుల కోసం పోరాటం చేసి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రతి గ్రామంలో బహుజనుల ఆధ్వర్యంలో గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారుగౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ సర్వాయి సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల కోసం చేసిన పోరాటాన్ని కొనియాడారు అదే స్ఫూర్తితో బహుజనులు ఏకమవ్వాలని కోరారు నెక్కొండ మండల గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నెక్కొండ నడిబొడ్డున సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించే కార్యక్రమానికి సన్నాహాలు నిర్వహించామని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని అన్నారు నర్సంపేట డివిజన్లోనే 35 వేల పైచిలుకున్న గౌడులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కక్కెర్ల నాగయ్య, పలుసం రాములు, గడ్డం ఆనందం, కమిటీ సభ్యులు తాళ్లపల్లి చెన్నకేశవులు, పలుసం పూర్ణచందర్ , గీరగాని శ్రీను ,అంబాల రాంగోపాల్, గడ్డం శ్రీను , గౌడ సంఘం నాయకులు పలుసం ముత్తయ్య, మాజీ ఎంపీపీ సారంగపాణి, కొంకాల ఐలయ్య, గంధం రాజు, గంధం సుధాకర్, కక్కెర్ల శ్రీనివాస్ , దోమటి సుధాకర్, కదురు జగన్, జనగాం సాయిలు , తాళ్ల పెల్లి ఎల్లయ్య, తాళ్ల పెల్లి భాస్కర్, బూరుగు బుచ్చయ్య, దొనికెన మధు, కక్కెర్ల యాకన్న ,మరియు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా గొర్ల యశ్వంత్ యాదవ్

మీ నమ్మకాన్ని నిలబడుతా అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞుణ్ణి /యశ్వంత్ యాదవ్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ ను నియమిస్తూ ఆ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ సమక్షంలో నియామక పత్రం అందజేశారు. యశ్వంత్ యాదవ్ తన చిన్న వయసు నుండే అతని తండ్రి గొర్ల మహేశ్వర్ రాజ్ యాదవ్ మరియు బాబాయ్ రాగం నాగేందర్ యాదవ్ ప్రోత్సహంతో యాదవ సంగ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు అతని ప్రస్థానం భేల్ ఎంప్లాయిస్ యాదవ్ సంగం, శేరిలింగంపల్లి యాదవ సంఘం నుండి ఆదివారం నాడు రాష్ట్ర మరియు జాతీయ స్థాయి నాయకునిగా ఎదిగిన యాదవ యువ నేత యశ్వంత్ రాజ్ యాదవ్..అతని సేవలు గుర్తించి 2011లో జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ గారి ఆదేశాల మేరకు తనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కార్యదర్శిగా నియమించిన అప్పటి రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్. ఆ తరువాత అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గా, జాతీయ యువజన కోఆర్డినేటర్ గా ఇప్పుడు రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నియమించడం రాష్ట్ర నాయకత్వం యువకులలో ఉత్సాహం నింపారు అని తెలపడంలో ఏ మాత్రం సందేహంలేదు. అతని నియామకం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలు యాదవ నేతలు మరియు యువ నేతలు సంతోషం వెక్తపరిచి రాష్ట్ర కార్యవర్గానికి ప్రశంశలు మరియు యశ్వంత్ కీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంగంలో కింద స్థాయి నుండి ఎదిగిన నన్ను గుర్తించి తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. యదవులలో ఐక్యత, చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తానని ముఖ్యంగా నిరక్షరాస్యతను గ్రామాల్లో నిర్మూలించే విధంగా తగు ప్రణాళికను సిద్ధం చేస్తామని ఒక ప్రకటనల్లో తెలిపారు. యాదవుల చరిత్రను యాదవులు మర్వకుండ తగు చర్యలు తీసుకుంటామని మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ముఖ్యంగా యాదవ్ ఐక్యతకు చిహ్నంగా నిలిచిన సదర్ ఉత్సవం ప్రతి ఏటా అన్ని మండల మరియు జిల్లాల సెంటర్లో ఉత్సవాలు ఘనంగా జరుపుకునేవిధంగా చూస్తామని తెలిపారు, అలాగే నిరుద్యోగులకు జాబ్ మెల, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు జిల్లాల వారీగా నిర్వహించే ప్రయత్నం పెద్దల ఆదేశ సయాయ సహకారాలతో నిర్వహిస్తామని తెలిపారు యశ్వంత్ యాదవ్. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ ఆశిస్సులతో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు యాదవ మహాసభ ముఖ్య నాయకులతో కలుపుగోలుగా ఉంటూ యువ యాదవుల సహకారంతో యాదవుల అభిరుద్దికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులను మరియు జిల్లా యాదవ మహాసభ నాయకులను సంప్రదించి కమిటీలను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షునిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ శ్వపన్ ఘోష్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ సింగ్ యాదవ్, ఉపాధ్యక్షులు మరియు శతాబ్ది ఉత్సవ సమితి చైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ యాదవ్, ఉపాధ్యక్షులు సొంప్రకష్ యాదవ్, మా గురుదేవులు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్, జాతీయ యువజన అధ్యక్షులు ప్రదీప్ బెహరా యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి మరియు జి ఎచ్ ఎం సి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్ గార్లకి, ఏషం మనీష్ యాదవ్, విజయ్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులకు, ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు మరియు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన యశ్వంత్ యాదవ్.

## శ్రీ చైతన్య భారతి హై స్కూల్లో ముందస్తు రక్ష బంధన్ వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోనీ శ్రీ చైతన్య భారతి హై స్కూల్లో ముందస్తు రక్ష బంధన్ వేడుకలు నిర్వహించారు. పిల్లలకు రక్షాబంధనం ఎందుకు నిర్వహిస్తారు,రక్ష బంధన్ ప్రాముఖ్యతను అన్న చెల్లెళ్ళ,అక్క తమ్ముళ్ళ అనుబంధాన్ని గురించి ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని శ్రీపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మరిపల్లి జనార్ధన్, దొమ్మాటి తిరుపతి గౌడ్, గాంధారి శ్రీనివాస్, ప్రదీప్, మరి పెల్లి రవి, శేఖర్, దొమ్మటి రామకృష్ణ, కొయ్యడి మహేందర్,శ్రీ చైతన్య భారతి కరస్పాండెంట్ మ్యాకల శ్రీనివాస్, మండల పరిషత్ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, మరియు జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయుడు నాగరాజ్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గోప్ప పోరాట యోదుడు సర్వాయి పాపన్న .. గాలి రవికుమార్ గౌడ్..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్,



మొగలులకు వ్యతిరేకంగా ప్రజలపక్షాన పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం, ఆత్మ గౌరవం కోసం అనేక వీరోచిత పోరాటాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, మొగలులకు వ్యతిరేకంగా విరోచితమైన తిరుగుబాటు చేసి, గెరిల్లా యుద్ధాల ద్వారా అనేక కోటలను స్వాధీనం చేసుకుని ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా అనేక రకాల ఉద్యమాలు, పోరాటాలు చేశారన్నారు. భవిష్యత్ తరాలకు పాపన్న గౌడ్ గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క త్యాగాల గురించి స్మరించు కుంటూ పోస్టల్ స్టాంప్, పోస్టల్ కవర్ లను విడుదల చేశారన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో పాపన్న గౌడ్ చరిత్రను ప్రచురించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ కీయాలకు అతీతంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఐతగోనివెంకటేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల సైదులు, గౌడ్, సంఘం నాయకులు వడ్డెగోని గంగాధర్ గౌడ్, రావుల వెంకటనారాయణ గౌడ్, రావుల సైదులు గౌడ్, రావుల వెంకటేశ్వర్ గౌడ్, వడ్డెగోని రాంబాబు గౌడ్,రావుల నర్సింహ్మ, రావుల కళ్యాణ్, వడ్డెగోని శ్రీశైలం, వడ్డెగోని మల్లేష్ గౌడ్, రావుల అజయ్, రావుల కార్తిక్, రావుల సందీప్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్థార్ సర్వాయి పాపన్న

బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు
జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు.సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు, పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరంతరం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను జయించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహా వీరుడని అణగారిన వర్గాలన్నింటిని కూడగట్టి మహా సైన్యాన్ని ఏర్పాటుచేసి రాచరిక వ్యవస్థ రద్దుకోసం కృషిచేసిన యోధుడని అన్నారు.వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలోడిసిసిబి జిల్లా డైరెక్టర్ కొండా సైదయ్య గౌడ్, న్యాయవాది ఉయ్యాల నరసయ్య గౌడ్ , నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మరికంటి లక్ష్మణ్ గౌడ్, వేదశ్రీ వెంకటేశ్వర్లు గౌడ్ , పోలంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, మైత్రి మండవ మధు, ఉద్యోగ సంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు గౌడ్ , కోసూరు బద్రి గౌడ్, వీరంకి నాగేంద్రబాబు గౌడ్, గాలి శ్రీనివాస్ గౌడ్, కారింగుల అరవింద్ గౌడ్, సైదులు గౌడ్, పగిడిపత్తి రామచంద్ర గౌడ్, సంపేట నరేష్ గౌడ్ కేశగాని రమేష్ గౌడ్, కాసాని మల్లయ్య గౌడ్, మట్టపల్లి సాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.........

## తొలి తెలుగు చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



ఢిల్లీ సుల్తాన్ లను తరిమి కొట్టిన ధైర్యశాలి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మొగలాయిల పరిపాలన కు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం.తెలంగాణ హిందూ హృదయ సామ్రాట్ పోరాట యోధుడు. గోల్కొండ కోటపై మొగలాయులకు వ్యతిరేకంగా సనాతన ధర్మ ధ్వజాన్ని ఎగురవేసిన మొదటి హిందూ హృదయ సామ్రాట్21 కోటలు కట్టిన మొట్టమొదటి స్వతంత్ర రాజు.పెన్నా నది.భీమా నది మధ్య ప్రాంతాన్ని పాలించిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారి చరిత్రను స్మరించుకుంటూ పోరాట స్ఫూర్తిని ముందుకు సాగిస్తూ , వారి ఆశయాలకు ముందు సాగుదాం.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న మరియు ధర్మ భిక్షం గౌడ్ విగ్రహాల దాత పబ్బు రాజు గౌడ్ , బత్తుల శ్రీశైలంగౌడ్ , చింతకింది అంజయ్య గౌడ్ ,సందగళ్ల విజయ సతీష్ గౌడ్ ,చెన్నగోని అంజయ్య గౌడ్ ,బొంగు జంగయ్య గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్ , మునుకుంట్ల సత్యనారాయణ ,తొర్పునురి నర్సింహా,బీఉష్కాగుల నాగరాజు , తొర్పునురి లింగస్వామీ , సుర్వి మహేష్ ,చేవగొని మహేష్, సుర్వి బాలరాజు, మామిడి శివ కుమార్ , సందగళ్ల కిరణ్, ఉష్కాగుల శ్రీశైలం%ఉ% గౌడ సంఘం నాయకులు మరియు యువజన సంఘం నాయకులు చౌటుప్పల్ మండలం విగ్రహాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణ మాఫీ కానీ రైతులకు వెంటనే చెలించాలి



బి జే పీ పార్టీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్

మంగపేట //ప్రజా గొంతుక // ఆగష్టు (18) : ఈరోజు ములుగు జిల్లా మంగపేట మండలం లో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్ గారి అధ్యక్షత ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆరు గారెంటీలా అబద్దాల పేరుతో గద్దనెక్కినటువంటి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తానని చెప్పి మూడు విడుదలగా ప్రకటించిన కూడా రైతులకు రుణమాఫీ జరగకపోవడం వలన రైతులు ఆందోళన ఉన్నారు రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి చేయని పక్షంలో బుధవారం రోజున మంగపేట మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతు వేదిక దగ్గర రైతుల అందరితో కలిసి ఆందోళన కార్యక్రమం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోదేం రవీందర్ గారు జిల్లా నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ గారు బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ గారు మండల ఉపాధ్యక్షులు దిడ్డి రమేష్ బుల్లి కొండ సాంబయ్య మండల ప్రధాన కార్యదర్శి చల్ల రామ్ కి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావుల జానకి రామ్ కర్రీ శ్రీను రామ గాని నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

ఎమ్మెల్యే అనిల్.కుమార్ రెడ్డి
యాదాద్రి భువనగిరి ఆగస్టు 18 ప్రజా గొంతుక ప్రతినిధి



భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న 374 జయంతి వేడుకను భువనగిరి కోట మీద ఘనంగా వేడుకలు.జరిపారు

## అరుదైన అద్భుత రాఖీ సోదరికి అంకితం

గజ్వేల్ ఆగస్టు18 ప్రజా గొంతుక



రాఖీ పౌర్ణమి సందర్భంగా రామకోటి రామరాజు తన అక్కకోసం కంటికి కనిపించని అరుదైన చిన్న పదిపైసలు 1988 నాటి నాణాలు సేకరించి వెయ్యికి పైగా ఉపయోగించి 10అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన అక్కకు అంకితమిచ్చిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న చెల్లెలు, అక్క తమ్ముడు జరుపుకునే మహాత్తరమైన పండుగ రాఖీ పండగ అన్నారు. మా అక్క జ్ఞాపకాలు నాలో పదిల పర్చుకొని నాలో ఉన్న కళకు పదును పెట్టి మా అక్క రాఖీ కట్టిన చేతితోనే ఈ అద్భుత రాఖీ చిత్రాన్ని రూపొందించి మా అక్క సంధ్యారాణికి అంకితమిచ్చానని తెలిపాడు. తను లేకపోయినా తన జ్ఞాపకలు మనసులో పదిలంగా దాచుకున్నానని రామకోటి రామరాజు తెలిపారు.

## అట్టహాసంగా పూర్వ విద్యార్ధుల సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలోనే కాకతీయ హై స్కూల్ లో 2003-04 పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 20 సంవత్సరాల తర్వాత ఒక ఫంక్షన్ హాల్లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు గత స్మృతులు నెమరు వేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అప్పుడు ఒక విద్యార్థి పేరు చెప్పగానే వాళ్ళ కుటుంబం అంతా గుర్తుకు వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని చెప్పారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## వైద్య విద్యార్థి పై అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలి..




కొవ్వొత్తులతో నివాళి అర్పించిన జగిత్యాల్ జిల్లా మార్కెటింగ్ అసోసియేషన్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మని ఇస్తారు అలాంటి వైద్యులపై ఈ మారణకాండ జరగడం చాలా సిగ్గుచేటు కొలకత్తా ఆర్జికల్ కాలేజీలో పీజీ విద్యార్థినిపై జరిగిన సంఘటనకు నిరసనగా జగిత్యాల్ జిల్లా మార్కెటింగ్ అసోసియేషన్ తరపున తహసిల్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులర్పించి దీనికి కారకులైన దోషులను వెంటనే శిక్షించి మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు ఏకతాటిపై నిర్ణయం తీసుకొని వైద్యులకు రక్షణ కల్పించాలని జిల్లా మార్కెటింగ్ అసోసియేషన్ తరపున డిమాండ్ చేశారు జిల్లా అధ్యక్షుడు గుండు సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్రి సంతోష్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్,అంజన్న,సహాయ కార్యదర్శి గంగారెడ్డి ప్రచార కార్యదర్శి సంపత్ కార్యవర్గ సభ్యులు పృథ్వీరాజ్,కార్తీక్,కీర్తి కుమార్,సభ్యులు రవి,రాజేందర్,ఆనంద్,రియాజ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్యార్థిని హత్య పై సమగ్ర విచారణ జరిపించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో జరిగిన పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన సమక్షంలో చర్ల మండలం నూతన కమిటీని 14 మందితో ఏర్పాటు చేయడం జరిగింది మండల కార్యదర్శిగా ఎస్.కె మెహమాద, మండల అధ్యక్షురాలుగా పూజారి సామ్రాజ్యం, సహాయ కార్యదర్శిగా సిమిడి సుజాత, ఉపాధ్యక్షురాలుగా లక్ష్మి కోశాధికారిగా నాగమని ఎన్నుకొని మిగిలిన వారిని సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ చర్ల మండలంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రగతిశీల మహిళా సంఘం మరియు సంఘం నాయకత్వం కృషి చేస్తుందని అన్నారు చర్ల మండల మహిళా లోకానికి ఈ నాయకత్వం అండగా ఉంటుందని అన్నారు ప్రసాదిత్య సమాజంలో స్త్రీ విముక్తి కోసం స్వేచ్ఛ కోసం సమానత్వం కోసం పోరాడవలసిన పరిస్థితి ఉన్నది అని అన్నారు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని అంశాలలో స్త్రీ పాలుపంచుకున్నప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం చర్ల అంబేద్కర్ సెంటర్లో ప్రజలు ప్రజాస్వానికి వాదులు విద్యార్థులు యువత యావత్తు సమాజం మొత్తం కూడా మెడికల్ విద్యార్థినిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని అన్నారు మెడికల్ విద్యార్థిని పై అత్యాచారం చేసిన కామాంధులను కఠినంగా శిక్షించాలని తద్వారా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు న్యాయస్థానాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. మరణించిన మెడికల్ విద్యార్థిని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్నారు.

# తేగడ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో బోనాలు పండుగఆషాఢ బోనాల పండగ అంటే గ్రామదేవత అమ్మవారిని పూజించే పండుగ.భోజనం ప్రకృతి.బోనం వికృతి. బోనం అంటే భోజనం.దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగావెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వె పెట్టి బోనంపై జ్యోతిని వెలిగిస్తారు. ఈ విధంగా తేగడలో జాతరను కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పెద్దలు.పిల్లలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1.న. చలో భువనగిరి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 18 ప్రజా గొంతుక ప్రతినిధి



సెప్టెంబర్ 1న చలో భువనగిరి చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య అన్నారు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంక్షేమ బోర్డే ఏకైక ధ్యేయమని వచ్చేనెల 27వ తారీకు సికింద్రాబాద్లోని హరిహర కళాభవన్లో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం సంబంధించిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దానికోసం వచ్చేనెల 1న బోనగిరిలో పెద్ద ఎత్తున చైతన్య యాత్ర కార్యక్రమం ఉంటుందని ఉద్యమకారులందరూ హాజరుకావాలని ఆయన అన్నారు

# మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరాకు చర్యలు...



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
బుకింగ్ చేసిన 48 గంటల లోగా ఇసుక సరఫరా
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

మన ఇసుక వాహనం ద్వారా ఆగస్టు 19 నుంచి ఇసుక డెలివరీ పెద్దపల్లి సుల్తానాబాద్ మండలాలలో ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం విధానాన్ని ప్రారంభిస్తున్నామని, మన జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాలలో ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక సరఫరా కోసం ఆన్ లైన్ %ఫ్ట్రజూం:7/స్త్రఎఱజ.ఎ్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకోవాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల లోగా డెలివరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు టన్ ఇసుక సరఫరా కోసం పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి 1900 రూపాయలు, పెద్దపల్లి మండలం సబితం గ్రామానికి 2100 రూపాయలు, పెద్దపల్లి మండలానికి 1750 రూపాయలు, సుల్తానాబాద్ మండలానికి 1100 రూపాయలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.మన ఇసుక వాహనం వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం నుంచి ఇసుక డెలివరీ ప్రారంభిస్తామని తెలిపారు. మన ఇసుక వాహనం కాల్ సెంటర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఏర్పాటు చేశామని, ఇసుక బుకింగ్ లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ నెంబర్ 08728-223310, 08728-223318 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని , ఇతర ముఖ్య సమాచారం కోసం ఇంచార్జి అధికారి కే.శ్రీనివాస్ 9515977538 నంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇది ప్రజా పాలన కానే కాదు



రెడ్డి పెట్టుబడిదారుల పాలన
బిసి, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగుల్ని మోసం చేయడమే ఈ స్కిల్ యూనివర్సిటీ లక్ష్యం,
జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు విజయరామరాజు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ భూమి, సంపద, ఓనర్లపై పెద్దపెద్ద గ్లోబల్ పెట్టుబడుదారులకి, ఈ దేశ అగ్రకులాల పారిశ్రామికవేత్తలకు హక్కు ఎక్కడిది,? ఎవరిచ్చారు? ఈ తెలంగాణ భూమి పుత్రులైన బీసీ ఎస్సీ ఎస్టీల భూసంపదని ఆనంద్ మహేంద్ర లాంటి కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పి యంగ్ ఇండియా పేరుతో స్కిల్ యూనివర్సిటీ రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల గ్రామంలో వేల ఎకరాల్లో ఏర్పాటు చేసే ఈ సంస్థల కి ఆనంద్ మహేందని చైర్మన్ గా పెట్టడమేమిటని ధర్మసమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ప్రచార కమిటీ నాయకులు విజయరామరాజు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . ఈ కాంగ్రెస్ పార్టీ దోపిడీ విధానం తో ఏర్పాటు చేసే ఈ స్కీల్ వర్సిటీ ,గేట్ ని కూడా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగుల్ని ముట్టుకోనివ్వరు. మన కళ్ళముందే ఇంత భయంకరమైన దోపిడి జరుగుతుంది ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు అందరూ ఈ భారత రాజ్యాంగ వ్యతిరేక పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీని అహంకార పూరిత నిర్ణయాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బిఆర్ ఎస్, బిజెపి కాంగ్రెస్ అగ్రకుల పార్టీలన్నీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగుల్ని మోసం చేస్తూనే ఉన్నాయని ఇప్పటికైనా మేల్కొని ఈ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న నిరుద్యోగులు అందరూ కలిసి నిరుద్యోగుల ప్రభుత్వాన్ని ధర్మసమాజ్ పార్టీ ద్వారా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు కొండమీద శ్రీనివాస్, సైదులు, రమేష్, నిరంజన్, పాల్గొన్నారు

# రాఖీ పండుగ వేడుకలు నిర్వహించిన దబ్బటి శేఖర్



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల పరిధిలోని పెద్ద కొండూరు గ్రామంలో సాయి యాదాద్రి సేవ ఆశ్రమంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ అక్కాచెల్లెళ్ల అన్న తమ్ముళ్ల కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న దగ్గరకు చేర్చేది అనుబంధం రాఖీ పౌర్ణమి అని అక్క చెల్లెలు అన్న తమ్ముడు లేరని బాధపడద్దని వృద్ధులకు తెలియజేశారు. బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు స్వర్ణలత అక్కయ్య చేతుల మీదుగా వృద్ధులకు రాఖీలు కట్టి పండ్లు ,మిఠాయిలు పంపిణీ చేసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, ముత్యాలు , శివ ఆశ్రమ నిర్వాహకులు పద్మ , వృద్ధులు , తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి.



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 18 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లాలో పలు వివాహ శుభకార్యములకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి . వివాహ శుభకార్యములకు, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంట మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సీనియర్ నాయకులు సంరెడ్డి వెంకటరెడ్డి,.పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమన్,కాడమోని ప్రభాకర్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ఘన నివాళులు అర్పించారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ జ్యోతి పాల్గొని ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసి అభివృద్ధి అధికారి , జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ, గౌడ సంఘ ప్రతినిధులు బాలసాని వెంకటేశం గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పట్లమానవత్వాన్ని చాటుకున్న ప్రిన్సిపాల్ ధనుంజయ్

ట్రిపుల్ ఐటీ త్రిపురలో సీట్ పొందిన విద్యార్థికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చేయూత

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 18 చిక్కిరి శ్రీకాంత్


విద్యార్థి మూనావత్ సిద్దు


ప్రిన్సిపల్ ధనుంజయ్

మహేశ్వరం మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న మహేశ్వరం మండలంలోని గంగారం తండాకు చెందిన మునావత్ సిద్దు అనే విద్యార్థి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐఐటి జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఐఐఐటీ త్రిపుర యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీట్ పొంది రెండు రోజుల క్రితం త్రిపుర ఐఐఐటీలో జాయిన్ కావడం జరిగింది.తండ్రి మునావత్ శంకర్ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున విద్యార్థి వాళ్ళ బాబాయ్ రాజేందర్ ఆర్థిక సహాయంతో ఐఐఐటీలో జాయిన్ అయినాడు.సిద్దు 7వ తరగతిలో వున్నపుడే తల్లి చనిపోవడంతో వాళ్ల బాబాయ్ ప్రోత్సాహంతో వాళ్ల అన్న మరియు చెల్లెలు విద్యను అభ్యసిస్తున్నారు.కాలేజీలో ఫీజ్ కట్టడానికి ఇరవై వేల రూపాయలు తక్కువ పడ్డాయని తను చదువుకున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్ కి ఫోన్ చేసి అడుగగా ప్రిన్సిపాల్ ఉన్నత చదువులకు పేదరికం అడ్డంకి కావొద్దు అనే కృతనిశ్చయంతో సిద్దుకి తన వంతుగా గూగుల్ పే ద్వారా సిద్దుకు ఇరవై వేల రూపాయలు పంపించి మంచిగా చదువుకొని స్కూలుకు మరియు మన మహేశ్వరం మండలానికి మచి పేరు తెచ్చేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థి సిద్దుకి సూచన చేశారు.విద్యార్థి కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీట్ పొందినందున ల్యాప్ టాప్ కొనుక్కోవడానికి అదే విధంగా విద్యా ఖర్చుల కోసం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి విద్యార్థి సిద్దు యొక్క వ్యక్తిగత నంబరుకి ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం చేయాలని మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్ విన్నవించారువిద్యార్థి పేరు మునావత్ సిద్దుట్రిపుల్ ఐటీ త్రిపుర,కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్విద్యార్థి వ్యక్తిగత ఫోన్ నంబర్

8688067705 ఫోన్ పే లేదా గూగుల్ పే

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో దళిత, బహుజనలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. 60 శాతం ఉన్న బీసీలకు అటు చట్టసభల్లో ఇటు మంత్రి పదవుల్లో ఏమాత్రం ప్రాధాన్యత లేదని ఐదు నుంచి పది శాతం ఉన్న అగ్రకులాలకు చెందిన వారు 50% పైబడి పదవులు దక్కించుకున్నారని అన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరగాలని ఆయన అన్నారు. దేశంలో 52% జనాభా కలిగి ఉన్న బీసీలు నేటికీ విద్య ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడి ఉన్నారని న్యాయసాధనకు కుల గణన చేపడుతామని 2018లో అప్పట్లో హోం శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ పార్లమెంట్లో ప్రకటించారని కానీ నేటికీ అది అమలు కాలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా బీసీలకు ప్రత్యేక మంత్రి పదవుల శాఖలు ఏర్పాటు చేయడంతో పాటు దేశంలో అన్ని రాష్ట్రాలలో కులగలను చేపట్టాలని ఆయన అన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు ప్రాథమిక కల్పించడంతోపాటు తెలంగాణ బీసీ కులాలకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. ప్రభుత్వం పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం మంచి పద్ధతి కానీ కొంతమంది అధికారికంగా చేయలేదు. తెలంగాణకు తొలి బహుజన వీరుడు విప్లవకారుడు 12 మంది తో ఏర్పాటైన పాపన్న గౌడ్ సైన్యం 12వేల మంది సైన్యాన్ని తయారుచేసి బహుజన రాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్క బహుజన బిడ్డ తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని కోరారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లా కేంద్రాలలో పాపన్న గౌడ్ విగ్రహాలను నెలకొల్పడంతో పాటు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ గౌడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు రేసు నాగయ్య గౌడ్ ఉపాధ్యక్షుడు ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ అయితే గాని మల్లయ్య గౌడ్ శ్యాంసుందర్ రాపర్తి జానయ్య ప్రసాద్ రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరాంకి శుభాకాంక్షలు తెలిపిన టీజేఎస్ నాయకురాలు స్రవంతి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆచార్య ప్రొఫెసర్ కోదండరాంని టీజేఎస్ నాయకురాలు అరికిల్ల స్రవంతి హైదరాబాద్లోని ఆయన నివాసం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ రథసారధి, సకలజనుల ఆశజ్యోతి ఆచార్య కోదండరాం సార్ ని గవర్నర్ కోటా ఎమ్మెల్సీ గా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఏర్పాటు లో కీలక భూమిక పోషించిన కోదండరాం సార్ ని గత కెసిఆర్ ప్రభుత్వం కనీసం గుర్తింపు కూడా ఇవ్వలేదని,ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ ఏర్పడ్డదో ఆ ఆశయాలను తుంగలో తొక్కి పాలన చేస్తున్న కెసిఆర్ కి వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారుడని కూడా చూడకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. కానీ తెలంగాణని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పడ్డ తరువాత మొదటిసారి అధికారంలోకి రాగానే ఉద్యమనాయకునికి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి తెలంగాణ అభివృద్ధి కి బాటలు వేసింది. తెలంగాణలో గాడిన పడ్డ విద్యా వ్యవస్థ దారిలో పడాలంటే కోదండరాం సార్ కి మంత్రి వర్గంలో చోటు కల్పించి, విద్యాశాఖ మంత్రి గా అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్రవంతి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

ఆగస్టు 22 న ఛలో హైదరాబాద్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్

ప్రజా గొంతుక ఆగస్టు 18 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముకమామిడి గ్రామంలో ఆగస్ట్ 22న చలో హైదరాబాద్ కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్.రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న చలో హైదరాబాద్ లో జరుగు ధర్నా కార్యక్రమం ను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నూపా భాస్కర్ మాట్లాడుతూ.రాష్ట్రంలోని పేద ప్రజలకు పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ దూరమయ్యారని,దళిత, గిరిజన,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు నేటికీ ఉండడానికి సరైన ఇండ్ల స్థలాలు లేక,సొంతంగా గృహాలు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న హామీల అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి,ఇండ్ల నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని,పోడు భూములకు పట్టాలిచ్చి,సాగు హక్కులనూ కల్పించాలని,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,ఏడాదికి రూపాయలు 12 వేలు కేటాయించాలని,మహిళల కు,వ్యవసాయ కార్మికు లకు ప్రకటించిన మహా లక్ష్మి,12 వేల రూపాయల పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని,బీడీ కార్మికుల,ఇతర పెన్షన్ దారులకు రూపాయలు 4016 లు వెంటనే ఇవ్వాలని,అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22 న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిందని,ఈ సందర్భంగా హైదరాబాదులో వేలాది మందితో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్,పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, మండల నాయకులు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు పుప్పాల నాగేశ్వరరావు వెలకం చలమన్న మరియు నాయకులు దేవల్ల దాసరి పబ్బు శ్రీను బత్తుల ఆంజనేయులు గుగులోత్ కిసాన్ గట్టిగొర్ల ఐలయ్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి.




ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 18 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గ పరిధి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ చందన చెరువు కట్ట పైన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాలవేసి జయంతి నివాళు లర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బహుజనుల గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు కుల, మత, జాతి విభేదాలు లేని సమాజం కోసం 350 ఏళ్ల క్రితమే కృషి చేసిన పోరాట యోధుడు, మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ (1650-1710), ఆ మహావీరుడి జయంతి సంధర్భంగా, ఆయన వీరగాథలను స్మరించుకుంటూ, 17వ శతాబ్దానికి చెందిన బహుజన రాజుగా చరిత్ర పుటల్లోకి ఎక్కిన పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు తెలియజేస్తూ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ఫ్లోర్ లీడర్లు, నాయకులు కార్యకర్తలు గౌడ సంఘ కుటుంబ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కవితా గానాన్ని వినిపించిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, పోతుగంటి వీరాచారి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆదివారం,ఉదయం



ఆంధ్ర ప్రదేశ్ లోనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ7 జిల్లా అమలాపురంలో ఐ.ఎస్.ఓ.గుర్తింపు పొందిన,అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక,సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిర్వహణ సారధ్యంలో శ్రీ శ్రీ కళావేదిక బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనం అమలాపురంలో 138 వ శతాధికా కవి సమ్మేళనం తెలుగు భాషా దినోత్సవ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త.డా.పోతుగంటి వీరాచారి,స్మృతి సాంప్రదాయాలు అనే కవిత గానాన్ని వినిపించారు. వీరాచారి తెలుగు భాషా,సంస్కృతి- సాంప్రదాయాల అభివృద్ధికి సాహిత్య%శీ%, ద్వారా కృషి చేస్తున్నందుకు అభినందిస్తూ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే బాలార్జున సత్యనారాయణ,జిల్లా అధ్యక్షుడు నల్ల నరసింహమూర్తి చేతుల మీదుగా జ్ఞాపిక పూలమాల, శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవులు రచయితలు సాహితీ అభిమానులు వీరాచారి నీ అభినందించారు. అనంతరం పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ ఈ సన్మానంతో మరింత బాధ్యత పెరిగిందని, రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని నన్ను సన్మానించిన శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కమిటీ కార్యదర్శి డాక్టర్ పార్థసారథి గారు. జాతీయ రాష్ట్ర కమిటీ సభ్యులు, రెండు తెలుగు రాష్ట్రాలే కాక కర్ణాటక శ్రీ శ్రీ కళా వేదిక అధ్యక్షురాలు ప్రభాశాస్త్రి జోష్యుల ఒరిస్సా నుండి మొత్తం150 మంది కవులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

ఘనంగా బహుజన విప్లవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూర్యాపేట గీత కార్మిక సంఘ భవనంలో బహుజన చక్రవర్తి తొలి రాజు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 ఉత్సవాలలో పాల్గొని ఆ మహనీయునికి నివాళు లర్పించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కెక్కిరేణి నాగయ్య గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మోదాల లక్ష్మణ్ గౌడ్, సూర్యాపేట కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్, తెలంగాణ గౌడ్ సంక్షేమ సంఘం సూర్యాపేట అధ్యక్షులు పల్స వెంకన్న గౌడ్, కెక్కిరేణి సత్యనారాయణ గౌడ్, గుణగంటి కృష్ణ, ఎల్గూరి గోవింద్ గౌడ్, పొడి శెట్టి వెంకన్న గౌడ్, తెలంగాణ గౌడ సంఘం సూర్యాపేట నాయకులు కెక్కిరేణి ఆనంద్ గౌడ్, రాపర్తి రాము గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# మౌమిత కు నివాళి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

కలకత్తాలో వైద్యురాలు మౌమిత పై జరిగిన దారుణ హత్యకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా ఆధ్వర్యంలో లక్ష్మీనగరం సెంటర్ నందు మౌమిత చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేవా మాట్లాడుతూ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్యురాలు మౌమిత కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒకచోట మహిళలపై అగత్యాలు జరుగుతున్నాయని, మహిళలపై దాడుల చేసిన వారిని శిక్షించుటకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శిరపు అప్పల రెడ్డి, డివిజన్ సేవాదళ్ అధ్యక్షుడు పిలక వెంకటరమణారెడ్డి గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్,డింగి సందీప్ రెడ్డి,చింతపల్లి శీను, కటుకూరి మౌలి, పులి రాజు, కొండ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ పై హత్య అత్యాచారం చేసిన నిందితులకు కఠినంగా శిక్ష పడాలి

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోని కూరేళ్ల గ్రామంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోల్ కతాలో గల ఆర్ జి కార్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలు డాక్టర్ మౌమిత పైన జరిగిన ఘటనకి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున సంతాపం ప్రకటిస్తూ నిందితులు ఎంత మంది ఉన్న వారు ఏ స్థాయిలో ఉన్న ప్రభుత్వం మాత్రం విడిచిపెట్టొద్దు అని విజ్ఞప్తి చేశారు . కనిపించే దేవుళ్ళు డాక్టర్లు అంటారు కాని ఆ దేవుళ్లకే రక్షణ లేకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు . వైద్యుల జోలికి రాకుండా కొత్త చట్టాలు తీసుకొని రావాలని కోరారు . కొంచెం కూడా కనికరం మానవత్వం లేకుండా వారి పైశాచిక ఆనందం కోసం డాక్టర్ మౌమిత ని అత్యాచారం , హత్య చేసిన నిందితులకు మరణశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు . చనిపోయిన జూనియర్ వైద్యురాలికి అండగా నిలిచిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు . ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి పిలుపుకి మా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున వారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు . కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జూనియర్ వైద్యురాలి ఘటనపై స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు .

## సాయితేజ ఐరన్ హార్డ్ వేర్ యజమానులకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క గారు





ఏటూరునాగారం // ప్రజా గొంతుక //ఆగష్టు (18): తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ ( రాఖీ పౌర్ణమి ) పండుగ సందర్భంగా ఏటూరునాగారం మండల వాసులు ప్రముఖ వ్యాపార వేతలైన సర్వ సాయి కుమార్ మరియు సర్వ అక్షిత్ కుమార్ లకు రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసారి సీతక్క గారు రాఖీ కట్టి మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సాయి, అక్షిత్, వెంకటేష్, బండారి లక్కీ తదితరులు పాల్గొన్నారు

# వాడబలిజల మండల కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: వాడబలిజల సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎంబడి అర్జున్ రావు వాదం కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండలంలోని గంగోలు గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడబలిజలు తమ సమస్యల కోసం పోరాటాలు నిర్వహించేందుకు బలోపేతం కావాలని, వాడబలిజలు ప్రతి ఒక్కరూ కూడా మత్స్యకార సొసైటీలలో లైసెన్సులు కట్టాలని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క పథకాన్ని అందిపుచ్చుకునేలా ముందుండాలని సూచించారు. తమ సమస్యల పరిష్కారం కోసం అందరూ ఏకతాటిపై ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఎస్జీవోస్ కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణ, నరసింహారావు, సాంబశివరావు, టేకుల కుమార్, ఎంబడి రమేష్, బద్ధి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో యువకుడు మృతి



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్మగూడెం:

పాము కాటు గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నడికుడి గ్రామానికి చెందిన మడకం కామరాజు(26) %ం/శీ% రామ్మూర్తి ఆదివారం ఉదయం నడికుడి గ్రామ చివర్లోనే ఉన్నటువంటి పోడు పొలం దగ్గర గడ్డి మందు పిచికారి చేస్తుండగా అదే సమయంలో పాము కాటు వేసింది. దీంతో సహచర కూలీలు గమనించి వెంటనే కామరాజును ఆసుపత్రికి తరలించే క్రమంలో పోడు పొలం దగ్గర రోడ్డు మార్గం లేకపోవడంతో 2 కి.మీ వరకు భుజం మీద ఎత్తుకొని తీసుకొచ్చారు అనంతరం గ్రామానికి వచ్చిన తరువాత ఆటో సహాయంతో ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించే క్రమంలో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు పాముకాటు గురై హాస్పిటల్ తరలించే క్రమంలో అధిక సమయం పట్టడంతో మృతి చెంది ఉంటాడని సకాలంలో వైద్యం అంది ఉంటే యువకుడు బతికి ఉండేవాడిని నడికుడి గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని తోటి వారితో ఎంతో కలివిడిగా ఉండే కామరాజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.

# అత్యాచారం చేసిన మృగాలను వెంటనే కఠినంగా శిక్షించాలి

మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పశ్చిమ బెంగాల్లో వైద్యురాలిపై అత్యాచారం చేసిన మృగాలను వెంటనే కఠినంగా శిక్షించాలని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.పశ్చిమ బెంగాల్లో ఆర్.జి కార్ వైద్య కళాశాలలో జరిగిన అత్యాచార ఘటన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. వైద్యురాలికి సంబంధించిన అత్యాచార ఘటన కేసు విచారణ వెంటనే పూర్తి చేయాలి. దోషులను( మృగాలను ) కఠినంగా శిక్షించాలి అని అన్నారు. ఒక మెట్రోపాలిటన్ నగరంలో ఉన్న వైద్య కళాశాలలో ఇంత పెద్ద ఘటన జరగడం సమాజంలో మహిళలకు రక్షణ లేదు అనడానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యమే దీనికి కారణం అన్నారు. ఆర్జీ కార్ కళాశాల వైద్యురాలు అత్యాచార ఘటన దోషులను తక్షణమే కఠినంగా శిక్షించాలని విచారణ వెంటనే పూర్తి చేయాలని జాప్యం జరిగినచో దేశవ్యాప్తంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం నిర్వహిస్తామని ఆమె అన్నారు. కేవలం ఒక అత్యాచార ఘటన మాత్రమే కాదని ఇది మరో నిర్భయ ఘటనని అన్నారు అత్యాచారానికి గురైన వైద్యురాలు ప్రతిఘటించిన క్రమంలో ఆమెపై విపరీతమైన దాడి జరిగిందని సామూహికంగా అత్యాచారం జరిగినట్టుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది కనుక సిబిఐ వెంటనే దర్యాప్తును పూర్తి చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా న్యాయ విచారణ చేపట్టాలని ఆమె అన్నారు. దేశంలో అనేక చోట్ల వైద్య సిబ్బందిపై దాడులు జరుగుతున్నాయని అత్యాచార ఘటనలు జరుగుతున్నాయి. కావున వైద్య సిబ్బందిపై దాడులను నియంత్రించేందుకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని మహాదేవపూర్ మాజీ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్ అన్నారు

# నూతన వాహనాన్ని ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన బీరం రాఘవరెడ్డి నూతన వాహనం న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్దాయ పాపన్న జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూరు మండల పరిధిలోకూరెళ్ల గ్రామంలో ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతిని పురస్కరించుకుని మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం విగ్ర ఆవిష్కరణ కూరెళ్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది ఈ ఇద్దరి మహనీయుల విగ్రహాల దాత శ్రీ కప్పల సోమయ్య అలియాస్ పరిటాల రవి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించి మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార కోసం పోరాడి రాజ్యం సంపాదించిన మహనీయుడు సర్దార్ పాపారాయుడు అని అలాగే వరంగల్ జిల్లా కిలా షాపూర్ లో కోటనేర్పరచుకొని అక్కనుండి బోనగిరి కోటను అలాగే గోల్కొండ కోటను కూడా దండయాత్ర చేసి దక్కించుకున్ రాజ్య పరి పాలన చేసిన మహా నాయకుడు అన్నారు ఈ కార్యక్రమంలోతాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య మాజీ వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య గౌడ సంఘం అధ్యక్షుడు సుధా గాని మల్లేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు జాంగిర్ గౌడ్ కార్యదర్శి గణగాని శ్రీను గౌడ్ టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ సిబిఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ సంఘం నాయకులు ఎరుకల స్వామి గౌడ్ బూరుగు వెంకటేష్ గౌడ్ కప్పల నరసయ్య గౌడ్ సుధా గాని లక్ష్మయ్య గౌడ్ ఎరుకల ఉదయ్ కుమార్ గౌడ్ ఎరుకల పరశురాం గౌడ్ అర్జున్ గౌడ్ అంబాల శ్రీనాథ్ గౌడ్ వడ్లకొండ శ్రీను గౌడ్ కప్పల శశి కుమార్ గౌడ్ బుర్ర స్వామి గౌడ్ ఎరుకల అనిల్ కుమార్ గౌడ్ కప్పల వెంకన్న గౌడ్ భాష గౌడ్ గుండు సత్తయ్య గౌడ్ బుర్ర రాములు గౌడ్ సుధ గాని ఆగయ్య గౌడ్ సిపిఎం మండల నాయకులు రాములు మాజీ సర్పంచ్ ఉప్పల్ నరసింహ మాజీ సర్పంచ్ భాష బోయిన చంద్రమ్మ ఎల్లయ్య గడ్డం అశోక్ సందీప్ గౌడ్ జిత్తు గౌడ్ ఎరుకల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబందన్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోనిమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నివాసంలో రక్ష బంధన్ వేడుకలు ఆదివారం రోజు ఘనంగా మహిళా సోదరిమణులు నిర్వహించారు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వివిధ రంగాలకు చెందిన మహిళా సోదరిమణులు, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షబంధన్ తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గాంధీ గ్లోబల్ ట్రస్టు చైర్మన్ గున్న రాజేందర్రెడ్డి ట్రస్మా ఉపాధ్యక్షులు కేవీపీ కృష్ణారావు లకు రాఖీ కట్టి ఆశీర్వాదము తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య, ప్రధాన కార్యదర్శి శ్రీమతి డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, పోలోజు శ్రీలత, ముటుకుల్లోజు నీరజ, మునుకుంట్ల పద్మ, సుర్వి మంజుల, యానాల రాధిక, బద్దం స్వప్న, గోషిక సంధ్య, విజయ, వెల్తూరి రజిత, రాజపేట శ్రీలత, వనం మమత, పోలోజు జయశ్రీ, ఝాన్సీ రాణి, పార్శీ నికిత, పేరుపల్లి పుష్ప, గోశిక శ్రీవిద్య, చింతకింది శారద, పందుల సంధ్య, ఉయ్యాల నవనీత, జూలకంటి రేవతి, కీర్తన, పోలోజు జయమ్మ, పోలోజు నీరజ, వినుకొండ సరిత, చిలకంటి సువర్ణ, లక్ష్మి, అనూష, చిలకంటి సాయి మనోజ్ఞ, తదితర మహిళ సోదరీమణులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రామప్ప యూనియన్ సభ్యులు.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు 18: ములుగు జిల్లా, వెంకటాపూర్ గ్రామానికి చెందిన గ్యాస్ వెల్డర్ కావటి కార్తీక్ మృతి చెందారు. కార్తీక్ కుటుంబాన్ని రామప్ప యూనియన్ సభ్యులు పరమర్శించి, కార్తీక్ కుటుంబానికి 31వేల 500 రూపాయలు కార్తీక్ తల్లి దండ్రులకు అప్పచెప్పడం జరిగింది. ఈ కార్యక్రమములో ములుగు మెకానిక్ అధ్యక్షులు ఎండి అంకుష్ , నగేష్, పాషా విఘ్నేష్,ఎనబోయి రమేష్, అన్వర్, నగేష్, గణపతి, పాషా, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను గుంగల్ గ్రామంలో అదివారం మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఎంతో పవిత్రతతో మంగళ స్నానాలు ఆచరించి బోనం వండి మామిడాకులు వేపాకు తో అలంకరించి బోనంపై వెలుగుతున్న ప్రమిదనం ఉంచి గుడి చుట్టూ పలుమార్లు తిరిగి చివరకు బోనాన్ని తల్లికి భక్తిశ్రద్ధలతో అర్పించారు. అనంతరం గతంలో మొక్కుకున్న ప్రకారంగా పలువురు తెచ్చిన చీరలను పలు వస్త్రాలను తల్లికి అలంకరించారు. ఫార్మాలిటీగా చివరకు కొందరు కుల సంఘాల తరపున మేకలను బలి ఇవ్వగా మరికొందరు కోళ్లను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రొడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ అజయ్ కుమార్, మంగ,లక్ష్మయ్య,జ్యోతి,అఖిల,యాదమ్మ, రోడ్డ మణి ధ్రువన్ తేజ,రోడ్డ మణి వరుణ్ తేజ, స్వాతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇది రైతన్న ప్రభుత్వం

కాంగ్రెస్ నాయకులు ఆరేళ్ల భాస్కర్.

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరేళ్ల భాస్కర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, మరియు కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత బస్సు విజయవంతంగా అమలవుతుందని, గృహజ్యోతి జీరో కరెంట్ బిల్, ప్రతి గడపకు ఆనందాన్ని నింపిందని, త్వరలోనే,అన్ని పథకాలను అమలు చేస్తుందని రాబోయే కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా రైతులు మాఫీ కాని వారు ఉంటే ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని వారు కోరారు, లేనిచో మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దృష్టికి అయినా తీసుకురావాలని అన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 18: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల సంద ర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తొ కలసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరం అవుతుందని , " నాకోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు - జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ "అని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడారని , అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని ఒక మామూలు మనిషి తన కళ్ళ ముందు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఎదురించాలని ఉద్దేశంతోనే తనతో ఎలాంటి సైన్యం లేకున్నా ఆస్తి అంతస్తులు లేకున్నా అప్పటి ప్రభువులు అధిక పన్నులు వసూలు చేస్తుంటే వారిని ఎదిరించి దాదాపు అనేక కోటలను తన ఆధీనంలోకి తెచ్చుకొని ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.రాజులు, రాజ్యాలు అంతరించిన అనంతరం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని నేటికీ ప్రజలకు సమస్యలు ఎదురవుతే స్థానిక అధికారులకు తెలియజే యాలని లేదా రాజ్యాంగ బద్ధంగా ప్రజలు అధికారులను ప్రశ్నించవచ్చని తెలిపారు. స్థానిక గౌడన్న సమస్యలను తమ పరిధిలో ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అదేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలు మంత్రి అందచేశారు.అనంతరం కలెక్టర్ కు మంత్రి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సి ఈ ఓ సంపత్ రావు, ఎక్సైజ్ సి ఐ సుధీర్ కుమార్, బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యలపై సిఐటియు వాల్ పోస్టర్ విడుదల



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సిఐటియు కార్యాలయంలో పలు సమస్యలపై పోరాటానికి సిద్ధమని వాల్ పోస్టర్లు విడుదల చేసినారు ఎన్నికలు నిర్వహించి 8 నెలలు గడిచినా ఇప్పటివరకు గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంతో కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో అధికారికంగా సంప్రదింపులు జరిపి అమలు చేయలేక పలు సమస్యలు పెండింగ్లో ఉంటున్నందున సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా పలు సమస్యలపై పోరాటానికి సిద్ధమని గత యూనియన్ ఎలక్షన్ లో గెలిచిన సంఘం ఏఐటీయూసీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున గెలిచినప్పటి నుండి రెండు సంవత్సరాల గుర్తింపు పత్రం ఇచ్చి స్ట్రక్చర్ సమావేశాలకి ఆహ్వానించాలని లేదంటే అన్ని యూనియన్లను సమానంగా గుర్తించాలని, గత ఆర్థిక సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి 35% వాటా చెల్లించాలని, సీఎం పిఎఫ్ అన్ లైన్లో తప్పులను సరిచేసి పెండింగ్ చిట్టీలను వెంటనే ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ మరియు గ్రాట్యూటీని వెంటనే చెల్లించాలని మరియు సంస్థకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, కోల్ ఇండియాలో అమలవుతున్న అలవెన్స్ లపై ఆదాయపన్ను మాఫీని ఒప్పందాన్ని సింగరేణిలో కార్మికులకు అమలు చేయాలని, సొంతింటి కలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కార్మికులతో సంతకాల సేకరణ చేసి వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని ఆ తర్వాత జి ఎం ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని కార్మికులు పెద్ద సంఖ్యలో మద్దతు తెలిపి సమస్యలను పరిష్కరించుకోవాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకట స్వామి, అల్లి.రాజేందర్ ఆర్గనైజర్లు జోరుక.వెంకటేష్, చైతన్య రెడ్డి, కల్వల శ్రీనివాస్ తో పాటు కాసిపేట-2 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ధనిశెట్టి.సురేష్ సీనియర్ నాయకులు అలవాల సంజీవులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి

దనసరి అనసూయ సీతక్క.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు ఆగస్టు 18: గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.ఆదివారం వెంకటాపూర్ మండలం, పాపయ్యపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయితీ భవనంను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తొ కలసి ప్రారంభించారు.అనంతరం గ్రంథాలయం ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం పెండింగ్లో ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, రెండు కోట్ల 15 లక్షల రూపాయల నిధులతో పాలంపేట రోడ్డు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, స్మశాన వాటిక నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.మంచి, చెడు, ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తానని మంత్రి ఆన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక మహిళలకు మంత్రి సీతక్క రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అందరూ ఆడ బిడ్డల్ని గౌరవిస్తూ, రక్షిస్తూ వారికి అండగా నిలుస్తూ అన్ని రంగాలల్లో వారికి ప్రోత్సాహం కల్పిస్తూ ఎదగ నివ్వాలని మంత్రి తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అనేక గ్రామాలలో చాలా సంవ త్సరాల క్రితం కొంతమంది దాతలు తమ భూమిని విరాళంగా ఇచ్చి గ్రామ పంచాయతీ భవనాలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మించుటకు ఇచ్చి ప్రజల మనుషులను గెలుచు కునే వారని కానీ, నేడు ఈ కాలంలో కూడా గ్రామ పంచాయతీ భవనం నకు భూమీ విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరమని, గ్రామంలో సొంత నిధులతో, భూమితో పాటూ, భవనం నిర్మించి, గ్రంథాలయం ఏర్పాటుచేసి, బహుమానంగా విరాళంగా ఇచ్చిన తూడి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్

శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంథాలయం గ్రామంలో అనేక మంది యువతకు ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, సి ఈ ఓ సంపత్ రావు, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డిడబ్లుఓ స్వర్ణ లత లీనినా, ఎం పి డి ఓ, ఎం పి ఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, స్థల, భవన నిర్మాణ దాతలు, తూడి రవీందర్ రెడ్డి, సుకేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, మందల లక్ష్మి (మాజీ సర్పంచ్) సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధిద్దాం

**ప్రజా గొంతుక ప్రతినిధి**
**బచ్చన్నపేట మండలం,**



సామాన్య కుటుంబం లో జన్మించిన బహుజన వీరుడు, పోరాట యోధుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయాలను సాధిద్దామని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల వేడుకల సందర్భంగా, బచ్చన్నపేట మండల కేంద్రంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ,జిల్లాలోని రఘునాథ పల్లి మండలం ఖిలషా పూర్ లో అతి సామాన్య గౌడ కుటుంబంలో జన్మించి శిస్తు వసూళ్ళలో ప్రజలను పెడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి అన్ని వర్గాల పేద ప్రజల పక్షాన నిలిచి నిజాం ప్రభుత్వాన్ని ఎదురించి పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహాయోధుడని కీర్తించారు.పాపన్న గౌడ్ ఆశయాలను భావి తరాలకు తెలిపే విధంగా చేయాలి, పోరాట యోధుని జీవిత చరిత్రను పాఠ్య అంశంగా విద్యార్థులకు భోదిస్తూ సమాజ హితం కోరిన పాపన్న గౌడ్ లక్షణాలను, ఆదర్శ భావాలను నేటితరం పుణికి పుచ్చుకునేలా కృషి చేయాలని,17వ శతాబ్ద కాలానికి చెందిన పాపన్న గౌడ్ స్వేచ్ఛ, సమానత్వం వంటి పెట్టి అని అన్నారు, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొమ్మెన రాజయ్య గౌడ్, నల్లగోని బాలకిషన్ గౌడ్, బొమ్మెన ఆంజనేయులు గౌడ్, వేముల వెంకట్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, ముసిని రాజు గౌడ్, కక్కెర్ల రాజ్ గౌడ్, కక్కర్ల విజయ్, బైరగోని కనకయ్య గౌడ్, బొమ్మెన సందీప్ గౌడ్, అందే పరిసరాములు, బైరు వెంకటేష్ గౌడ్, దివాకర్ గౌడ్, మోహన్ గౌడ్ ,బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.